# నిర్ణయాలు

**జె.యు.బి.వి. ప్రసాద్**

ఏదో ఆలోచిస్తూ కంప్యూటర్ రూమ్‌లోకి అడుగుపెట్టాను. ఎవరూ కంప్యూటర్ వాడటంలేదు. మొదట ఎయిర్ కండిషనర్‌ని ఆన్ చేసాను. చిన్న చప్పుడు చేసి ఎయిర్ కండిషనర్ ఊరుకుంది. కొంచెం తెల్లబోయాను దీనికేం మాయరోగం వచ్చిందాని. వెంటనే నాలిక్కరుచుకున్నాను.

ఛీ! ఛీ! కంప్యూటర్ వాడటం మొదలు పెట్టాక పూర్తిగా మతిమరుపెక్కువయి పోతోంది. వచ్చే కరెంట్ సప్లయిలో హెచ్చు తగ్గులుండడంవల్ల ఎయిర్ కండిషనర్‌కి స్టెబిలైజర్ కనెక్టు చేయించాను. అది పని మొదలు పెట్టడానికి ఒక నిముషం పడుతుంది.

ఎ.సి ఆన్ అవగానే కంప్యూటర్ మెయిన్ ఆన్ చేసాను. డిస్క్ డ్రైవ్‌ని ఆన్ చేసాను. డిస్క్ డ్రైవ్‌ని కొంచెం ప్రేమగా తడిమాను. నా రహస్యాలను ఎన్నింటినో తనలో దాచుకుంది. కంప్యూటర్ రెడీకాగానే, కంప్యూటర్ తెరమీద 'ఎక్కడనుంచి ప్రోగ్రామ్ చదవాలి?' అనే అక్షరాలు ఇంగ్లీషులో కన్పించాయి. 'డిస్క్ మీద నుంచి' అని రిప్లయి ఇచ్చాను. ఎప్పుడు కంప్యూటర్ ఆన్‌చేసినా అదే ప్రశ్న అడుగుతుంది. "ఇదేం దిక్కుమాలిన కంప్యూటరో! ఆ ప్రోగ్రాం చదవనిదే కంప్యూటర్ పని చేయదు. ఆ ప్రోగ్రాంని "ఆపరేటింగ్ సిస్టమ్' అంటారుట: అడక్కుండానే చదవచ్చుగా!!" రోజు రోజుకీ విసుగెక్కువవుతోంది.

కంప్యూటర్ పనిచెయ్యడం మొదలు పెట్టింది. మొదటగా నా పేరు అడిగింది. నా పేరు ఇంగ్లీషులో టైప్ చేసాను. ఆ పేరుని కంప్యూటర్ తెరమీద చూపించింది. తర్వాత సీక్రెట్ పేరు అడిగింది. దీన్నే 'పాస్‌వర్డ్' అని అంటారు. అటూ ఇటూ ఒకసారి చూసి సీక్రెట్ నేమ్ టైపు చేసాను. విచిత్రం ఏమంటే నా సీక్రెట్ నేమ్‌ను మాత్రం కంప్యూటర్ తెరమీద చూపించదు.

"ఎవరికన్నా నా సీక్రెట్ నేమ్ తెలిస్తే?"

ఒక్కసారిగా వళ్ళు జలదరించింది. నా బ్రతుకు అంతా దానిమీదే ఆధారపడి ఉంది. నా వ్యాపారానికి సొంత వ్యవహారాలకి సంబంధించిన విషయాలన్నీ డిస్క్‌మీద 'ఫైల్స్'గా దాచాను. ఇంకెవరైనా ఆ ఫైల్స్ చూస్తే అంతే తంతుమరి!

ఇక్కడ నా గురించి కొంచెం చెప్పకోవాలి. నేను ఒక కంప్యూటర్ ఆఫీస్‌కి యజమానిని. నా దగ్గర ఇద్దరు ప్రోగ్రామర్స్, ఒక సిస్టమ్ అనలిస్ట్, ఒక కీ పంచ్ ఆపరేటర్ పనిచేస్తారు. బయట కంపెనీలనుండి కంప్యూటర్‌కి సంబంధించిన పనులని నా కంప్యూటర్ మీదచేసి కావల్సిన రిపోర్టులని తయారుచేసి వాళ్లకు ఇవ్వడం నా వ్యాపారం. కాబట్టి బయటి కంపెనీలకి సంబంధించిన విషయాలు కూడా నా కంప్యూటర్ డిస్క్‌మీద వ్రాసి ఉంచుతుంది.

"సారీ! కాఫీ" పిలిచాడు ప్యూన్ రాజన్. వెనక్కి తిరిగి చూసాను. తలుపు కొంచెం తెరిచి తలకాయ లోపలికి పెట్టి నా వైపు చూస్తున్నాడు. కంప్యూటర్ రూమ్‌లో కాఫీ, సిగరెట్ నిషిద్ధం.

బయటికి వచ్చి కాఫీ తీసుకున్నాను. రాజన్ కంప్యూటర్‌వైపు విచిత్రంగా చూసి వెళ్ళిపోయాడు.

"ఎక్సుక్యూజ్‌మి సర్!" పిలిచింది ప్రోగ్రామర్ కళ. ఏమిటన్నట్లు తల పంకించాను.

"ఆ ఇంటర్‌మీడియెట్ బోర్డు వాళ్ళ రిజల్ట్స్ రిపోర్టులు సిద్ధంగా ఉన్నాయి. మీరు ఒకసారి వెరిఫై చేస్తే వాళ్లకి పంపేస్తాము"

"ఈసారన్నా ప్రోగ్రామ్‌లో తప్పులు లేకుండా చూస్తారా? లేక క్రిందటిసారిలా పరీక్షకి కూర్చోనివాళ్లంతా పాస్ అయ్యారా?"

నవ్వింది కళ.

"అటువంటి దేమీ లేదండీ! క్రితంసారి రిజల్ట్స్ ప్రోసెస్ చేసింది మనంకాదు సర్! అన్నీ జాగ్రత్తగా చూసాము" వివరించింది.

"గుడ్! సిస్టమ్ అనలిస్ట్ మురళిని వెరిఫై చెయ్యమని చెప్పండి. ఈరోజే రిపోర్ట్స్ డిస్పాచ్ చెయ్యండి" దగ్గరలో ఉన్న ఫోన్ మ్రోగింది.

"హలో! మిస్టర్ రాబర్ట్?" కొంచెం కోపంగా అడిగిందొక కంఠం అవతలి వైపునుంచి.

"స్పీకింగ్" గొంతు సర్దుపట్టాను.

"నేను ప్రోవి కంపెనీ నుండి మాట్లాడుతున్నాను. మిమ్మల్ని మా డైరెక్టరుగారు అర్జంటుగా రమ్మన్నారు" ప్రోవి కంపెనీ మేనేజరు గొంతు వినిపించింది.

"ఓ.కె. కమింగ్!"

ఫోన్ పెట్టేసాను. ఏమిటీ అర్ధాంతరపు పిలుపు? నేను ప్రోవి కంపెనీ వాళ్ల స్టాకుకి సంబంధించిన విషయాలు ఆర్డర్స్ విషయాలు నా కంప్యూటర్‌మీద ప్రోసెస్ చేస్తూ వాళ్లకి కన్సల్టెంటుగా పనిచేస్తున్నాను. ఆ మేనేజరు ఎప్పుడు ఫోన్ చేసినా సరదాగా మాట్లాడతాడు. ఈ రోజెందుకో గుర్రుగా ఉన్నాడు.

ఆఫీసులో ఆ రోజు చెయ్యవలసిన పనికి తగిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి బయటపడ్డాను. కారులో బయలుదేరి ప్రోవి కంపెనీ చేరుకున్నాను.

"బాస్ మీ కోసం వెయిట్ చేస్తున్నారు. లోపలికి వెళ్ళండి" డైరెక్టరుగారి సెక్రటరీ నవ్వుతూ చెప్పింది.

అమ్మయ్య! ఏమీ లేదన్నమాట! మరి ఆ మేనేజర్ ఎందుకు గుర్రుగా మాట్లాడాడు? బహుశా ఆయన భార్య ఒక హోమ్ కంప్యూటర్ కొనమని షంటి ఉంటారు. గురుడు కొనలేక నామీద గుర్రుమన్నాడు. ఈసారి మా ఆవిడ కొత్తకంప్యూటర్ కొని పెట్టమన్నప్పుడు ఈయనకి తప్పకుండా ఫోన్‌చేసి ఇంకా ఎక్కువ గుర్రుగా మాట్లాడాలి.

డైరెక్టరుగారి రూమ్‌లోకి నడిచాను. ఇప్పటివరకూ ఎప్పుడూ డైరెక్టరుగారిని కలుసుకోలేదు. ఏం పని వచ్చినా మేనేజరుతోనే లావాదేవీలు. ఈ ప్రోవి కంపెనీ వాళ్ళు కంప్యూటర్లు తయారుచేసి అమ్ముతూ ఉంటారు. వాళ్ళకి సంబంధించిన కొన్నిముఖ్యమైన పనులని మట్టుకి బయటివాళ్ళకి ఇస్తారు. లేకపోతే విషయాలు వాళ్ళ స్టాఫ్ నుంచి లీక్ అవుతాయేమోనని వాళ్ల భయం. కాదు మరీ! పీత కష్టాలు పీతవి!!


రూమ్ చాలా బాగుంది. మా ఆఫీసు అంత ఉంది ఆ ఒక్క రూమూ!

"కూర్చోండి మిస్టర్ రాబర్ట్!" గంభీరంగా అన్నాడు డైరెక్టర్ ఎందుకో. ఈ డైరెక్టర్లంతా గంభీరంగా మాట్లాడతారు హు!

"థాంక్స్!" నేనూ గంభీరంగా అనడానికి ప్రయత్నించాను.

"మా కంపెనీలో కంప్యూటర్ల స్టాకు ఎంత వుందీ అనే సమాచారం ఎలా లీక్ అయిందీ?" సూటిగా విషయంలోకి దిగిపోయాడు డైరెక్టరు.

> **అదన్నమాట సంగతి! లేకపోతే ఈ డబ్బా మొహంగాడు కంపెనీ మేనేజరు ఎలా అయ్యాడా అని నాకు మొదటినుంచీ సందేహంగానే వుంది. ఊహు! ఆలోచించుకోవడానికి టైం లేదు నన్ను నేను రక్షించుకోవాలి.**




నాకేం అర్థం కాలేదు. అయోమయంగా చూసాను. నా బాధ అర్థం అయింది మేనేజరుకి. అన్నట్లు చెప్పడం మర్చిపోయాను కదూ! ఆ రూమ్‌లోనే మేనేజరు కూడా కూర్చున్నాడు. నేను రాగానే కాస్త చిర్రి చిర్రి చూసాడు. గురుడు ఇంకా వేడిగానే వున్నాడనుకున్నాను.

"మిస్టర్ రాబర్ట్! మా కంపెనీ స్టాఫుకి సంబంధించిన విషయాలవి మీరే ప్రోసెస్ చేస్తున్నారుకదా! ఎన్ని కంప్యూటర్‌లు రెడీగా వున్నాయో మీకు, నాకు, డైరెక్టరుగారికి తప్ప ఇంకెవరికీ తెలియదు. మా పోటీదారులైన ఎల్.సి.హెచ్. కంపెనీ వాళ్లు ఎప్పుడూ మాకు గట్టి పోటీ నిస్తున్నారు. ఈ మధ్యన గవర్నమెంటు అన్ని కాలేజీల్లోనూ కంప్యూటర్ పెట్టాలని నిర్ణయించింది. అందుకని వాళ్ళకి రెండు వందల కంప్యూటర్‌లు కావాలి. అతి కష్టంమీద మా మార్కెటింగ్ వాళ్లు ఆ ఆర్డరు సంపాదించారు. నిజానికి మా వద్ద నూట ఏభై కంప్యూటర్‌లు మాత్రమే రెడీగా ఉన్నాయి. ఈ విషయం ఎలాగో ఆ ఎల్.సి.హెచ్ కంపెనీ మేనేజరు మోహనరావుకి తెలిసింది. ఆయన వాళ్ళ సపోర్టు మేనేజరు రంగనాథన్ కలిసి ఈ విషయానికి ఋజువు సంపాదించారు. ఆ విషయాన్ని గవర్నమెంటుకి ఋజువుచేసి కాకుల్లా ఆర్డర్ ఎత్తుకుపోయారు. దీనివల్ల కంపెనీ నలభైకోట్లు నష్టపోయింది. ఇది ఒక లెక్కలోనికి రాదు. గానీ ఆ విషయాలు వాళ్లకి ఎలా తెలిసాయి? ఎలాగో మీవల్లనే ఈ సమాచారం లీక్ అయింది. దీనికి మీ సంజాయిషీ ఏమిటి?" కాస్త గుక్క తిప్పుకుని సీరియస్‌గా చూసాడు మేనేజరు.

ఏమిటో ఈ మేనేజరు పేరాలు మాట్లాడుతున్నాడు. బహుశా కాలేజీ రోజుల్లో డిబేటింగ్ పోటీల్లో మాట్లాడి ఉంటాడు.

"నో! ఇంపాసిబుల్! నా కంప్యూటర్‌మీద ఉన్న 'ఆపరేటింగ్ సిస్టమ్' అమెరికాలో గూల్డ్ కంపెనీ వాళ్లది. నాపేరు మీద ఉన్న ఫైళ్ళని కంప్యూటర్ ద్వారా ఎవరూ చదవలేరు. ఎవరికీ నా సీక్రెట్ పేరు తెలియదు. అది ఎలా సాధ్యం?" కొంచెం తీవ్రంగానే మాట్లాడాను.

వీళ్ళతో మెతగ్గా ఉంటే లాభం లేదు.

అడ్డంగా బుర్ర తిప్పాడు డైరెక్టర్.

"మరి ఇన్ఫర్మేషన్ ఎలా లీకయిందంటారు?" డైరెక్టర్ కొంచెం తగ్గాడు.


నా బుర్రలో ఒక ఆలోచన తట్టింది.

"అది నేనెలా చెప్పగలను? మీ మేనేజరుకి కూడా ఆ విషయాలు తెలుసుకదా! అయినా మీ స్టాఫు విషయం తప్ప ఈ కొత్త ఆర్డర్ సంగతి నాకేం తెలియదు. మీ మేనేజరుగార్ని ఎందుకు అనుమానించరు?" తెలివిగా ప్రశ్నించాను.

మేనేజరు చూసిన చూపులకి ఇంకోళ్లయితే పారిపోయేవారు.

"వాట్ నాన్‌సెన్స్ యు ఆర్ టాకింగ్? ఈ మేనేజరు నా అల్లుడే. తద్వారా కంపెనీలో పార్టనరు. ఆయనెందుకు చెప్తాడు?" విసుక్కున్నాడు డైరెక్టరు.

అదన్నమాట సంగతి! లేకపోతే ఈ డబ్బా మొహంగాడు కంపెనీ మేనేజరు ఎలా అయ్యాడా అని నాకు మొదటినుంచీ సందేహంగానే ఉంది. ఊహు! ఇలా ఆలోచించుకోవడానికి టైంలేదు నన్ను నేను రక్షించుకోవాలి.



"అదేమో నాకు తెలియదు. నా ఆఫీసు నుంచి ఆ విషయాలు ఎవరికీ తెలియలేదనే మాటని బల్లగుద్ది చెప్పగలను" బల్ల నిజంగానే గుద్దాను ఎఫెక్టు కోసం.

ఈ లోగా డైరెక్టరుగారి బల్లమీద ఇంటర్ కామ్ మోగింది. మన అల్లుడు గారు రిసీవరు ఎత్తి మాట్లాడాడు. అవతలనుంచి చెప్పేది సీరియస్‌గా విన్నాడు.

దొంగ దొరికాడన్నట్లు దొంగ మొహం మీద దొంగ నువ్వు ఒకటి మొలిచింది.

"నిన్న మీ ఆఫీసుకి కుమార్ అని ఒకతను వచ్చాడా లేదా?" డిటెక్టివ్‌లా ప్రశ్నించాడు మేనేజరు.

ఇత్తడి సిబ్బిలా మొహం పెడూనూ! మా ఆఫీసులో డబ్బు ఇచ్చి కంప్యూటర్‌ని వాడుకోవడం కోసం కొంతమంది వస్తూ ఉంటారు. వాళ్ళలో ఈ కుమార్ ఒకడు. అతను మూడు నాలుగు రోజుల నుంచి కంప్యూటర్ వాడుకోవడానికి వస్తున్నాడు.

"అయితే?" అన్నాను కొంచెం తిక్కగా.

"అతనెవరో మీకు నిజంగా తెలియదా?" ధీమాగా మొహం పెట్టాడు.

"ఎవడో ఒకడు మాయప్పగారి బొట్టెడు" మనసులోనే తిట్టుకున్నాను. వీడింత పర్టిక్యులర్‌గా అడుగుతున్నాడంటే ఎక్కడో నా కొంప ముంచబోతున్నాడన్నమాట.

కళ్ళెగరేసాను ఎవరన్నట్లు నా నిర్భయత్వం చూసి మేనేజరుకి ఒళ్ళు మండినట్లయింది. పాపం డైరెక్టరు గారికి ఏమీ అర్థం కావట్లేదు. అయోమయంగా చూస్తున్నాడు.

"అసలు విషయం ఏమిటి?" అడిగాడు మేనేజర్ని.

"ఆ కుమార్ ఎవరో కాదు ఎల్.సి.హెచ్ కంపెనీ మేనేజరు మోహనరావు తమ్ముడే సర్. ఈ రాబర్టుకీ వాళ్ళకీ ఏవో లావా దేవీలున్నట్లున్నాయి" చివరి వాక్యం కొంచెం వ్యంగ్యంగానే అన్నాడు.

నేను నిజంగానే వెర్రి మొహం వేసాను.

"ఇప్పుడే నాకీ విషయం తెలిసింది. మన కంపెనీలో ఒకరు నిన్న కుమార్ ఈ రాబర్ట్ కంపెనీకి వెళ్లటం కళ్ళారా చూసారు. ఇప్పుడు ఇన్ఫర్మేషన్ ఎలా లీక్ అయిందో అర్థం అవుతోంది కదా!" సంతోషంగా సెలవిచ్చాడు మేనేజరు.

డైరెక్టరు ఉగ్రుడయ్యాడు.

"మిస్టర్ రాబర్ట్! ది సీజ్ టూమచ్. ఈ ఆర్డరు మాకు లెక్కలోనే లేదు. గానీ ఇది కంపెనీ ప్రతిష్ఠకి సంబంధించిన విషయం. ఇప్పుడు నాకంతా అర్థం అవుతోంది. అసలు మీమీద కేసు పెట్టవచ్చు. ఈ విషయం మీద ఈ రోజు నుంచి మీతోవున్న డీలింగ్సు అన్నీ కాన్సిల్ చేసుకుంటున్నాం. మీరిక వెళ్ళచ్చు."

కొంచెం సేపుంటే మెడ పట్టుకుని గెంటే లాగున్నాడు. నెమ్మదిగా లేచి గబగబా బయటికి వచ్చేసాను.

* * *

ప్రోవి కంపెనీ సీక్రెట్ ఆ కుమార్ ద్వారా లీక్ అయిందని అర్థం అయిందనిగానీ ఎలా అన్నది బోధపడడం లేదు. నా సీక్రెట్ పేరు మా ఆఫీసులో నాకు తప్ప ఎవరికీ తెలియదు. నా సీక్రెట్ పేరు తెలియకుండా డిస్క్ మీద ఇన్ఫర్మేషన్ చదవడం ఎవరికీ సాధ్యం కాదు. ఆ కుమార్‌కి ఎలా తెలిసింది? అదీకాక మా స్టాఫ్ అంతా చాలా నమ్మకమయినవాళ్లు. నిజంగా వాళ్లలో ఒకరు ఏదైనా దురాశవల్ల ఈ పని చేసారనుకుందామంటే నిజంగా ఆ తప్పును నా మీద వేసుకోవచ్చు" వాళ్లు నన్ను ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకున్నారు. మొదట్లో నేను ఎక్కువ జీతాలు ఇవ్వ లేకపోయినప్పటికీ వాళ్ళకీ ఇతర కంపెనీలనుండి మంచి ఆఫర్లు ఉన్నప్పటికీ నా మీద అభిమానంతో నా కంపెనీలోనే వున్నారు. ఈ రోజు కంపెనీ ఇంతమంచి పొజిషన్లో ఉండటానికి కారణం కూడా వాళ్లే. త్వరలో వాళ్లని ఈ కంపెనీకి పార్టనర్స్‌ని వెయ్యబోతున్నాను. ఈ విషయం వాళ్ళకే తెలుసు. అయినా వాళ్లని అనుమానించడం కూడా మహాఘోరం. అసలు ఇంతకీ వాళ్లకి నా సీక్రెట్ పేరు తెలియదు కదా!



ప్రాఫ్ట్

బాంక్ మేనేజర్‌తో క్లర్క్ భయంగా చెప్పాడు.

"సార్ దొంగలు జొరబడి అందర్నీ కట్టేసి ఏడు లక్షల రూపాయల్ని మూటగట్టుకు పోతున్నారు"

"అంత డబ్బు తీసుకెళ్ళడం మంచిది కాదు. డ్రాఫ్టు తీసుకోమన్నానని చెప్పు" అలవాటుగా చెప్పాడు మేనేజర్.

—షేక్ కరీముల్లా
(పెదనందిపాడు)

ఆ ఆలోచనలో బుర్ర వేడెక్కింది. కారు దిగి ఆఫీసులోకి ప్రవేశించాను.

ఈ ప్రోవి కంపెనీ కాకపోతే దీని తాత మరో కంపెనీ. అది కాదు ప్రశ్న. నా సీక్రెట్ పేరు ఆ కుమార్‌కి ఎలా తెలిసిందా అన్నదే పాయింట్.

"సర్! సర్!"

నన్ను చూడగానే చాలా ఆదుర్దాగా ముందరకి వచ్చాడు సిస్టమ్ అనలిస్ట్ మురళి.

మళ్ళీ ఏం కొంప మునిగిందా అని ఒక్క క్షణం భయపడ్డాను.

"సర్! మనం ప్రోసెస్ చేసిన ఇంటర్‌మీడియెట్ వాళ్ళ పరీక్షా ఫలితాల్లో పెద్ద తప్పు ఉందిసార్" అన్నాడు గాభరాగా.

నాకు వణుకు పుట్టింది.

"ఆ రిపోర్టులు వాళ్ళకి పంపించేసారా?" ఆత్రంగా అడిగాను.

"లేదుసార్! అదృష్టంగా రిపోర్టులన్నీ వెరిఫై చేస్తుంటే తప్పు దొరికిందిసార్!"

అమ్మయ్య! చేతులింకా పూర్తిగా కాలలేదు. ఫరవాలేదు. ఆకులు పట్టుకోవచ్చు.


"ఏమిటా తప్పు?" నెమ్మదిగా అడిగాను.

"ఎవరికయినా ఏదైనా సబ్జక్టులో 30, 40, 50 లాంటి మార్కులు వస్తే అది సున్నాగా ప్రింటయింది సార్. దానివల్ల 70 మార్కులు వచ్చిన వాళ్ళ మార్కులలిస్టులో కూడా సున్నా అని ప్రింటయింది. మళ్ళీ రిజల్ట్ మటుక్కి కరెక్టుగా ఫస్ట్‌క్లాస్ అని వచ్చింది" ఒక క్షణం ఆగాడు మురళి.

"మళ్ళీ మిగతా నెంబర్లన్నీ బాగానే వున్నాయి సార్. ఏ సంఖ్యలో అయితే రెండవ అంకె సున్నా అవుతుందో

కలవరింత

శ్వేత





## వాకమాట

ఆఫీసులో అటెండర్లకు క్లర్కులకు స్టాఫ్ అందర్కీ క్లాస్ యిస్తున్నాడు ఆఫీసర్.

"మీకు అప్పగించిన పని ఎంత, నీచమైనదైనా కానియండి, ఎంత హేయమైందైనా సరే—మరెంత అసభ్యకరమైనదైనా కానీ— చెప్పిన అధికార్ని ఒకమాట అనే హక్కు అధికారం మీకుంటుంది" ఆవేశంగా అన్నాడు.

"ఏంట్సార్. ఆ వాక్కమాట"

"చిత్తం అనటం" చెప్పాడు.

—లకనం మూర్తి (కాకినాడ)

ఆ నంబరు మొత్తం సున్నాగా ప్రింటయింది సార్" చెప్పాడు మురళి.

నా కర్థం అయింది. ఎవరో ప్రోగ్రామ్ తప్పు వ్రాసారు. చిర్రెత్తింది.

"ఎవరు ఆ ప్రోగ్రామ్ వ్రాసింది?" చికాగ్గా అడిగాను.

"ప్రోగ్రామర్ కార్తీక్ సార్" నెమ్మదిగా చెప్పాడు. ఏడీ కార్తీక్ అన్నట్లు చూసాను. ఇంతలో కార్తీక్ ఇంచుమించు పరుగెత్తినట్లు కంప్యూటర్ రూమ్‌లోంచి వచ్చాడు.

"నా ప్రోగ్రామ్‌లో ఏమీ తప్పలేదు. నేను మొదట్నించీ చెప్తూ ఉంటే మురళిగారు వినిపించుకోలేదు. ఇప్పుడే కంప్యూటర్ మీద టెస్టు చేసాను. నేనా ప్రోగ్రామ్ 'కోబాల్'లో వ్రాసాను. ఆ 'కోబాల్' నిండా తప్పులేసార్! ఆ కోబాలే నా ప్రోగ్రాం తప్పుగా అర్థం చేసుకుంది. అందుకే ఆ ప్రోవి వాళ్ళ 'కోబాల్' వద్దూ 'ఎల్.సి.హెచ్ వాళ్ళ కోబాల్ కొనండి అంటే మీరు వినలేదు" గబ గబా చెప్పాడు కార్తీక్.

హతవిధీ! ఆఖరికి తప్పంతా నా మీద నెట్టేసాడు.

"సరేలెండి! ఈసారి మట్టుకి ప్రోగ్రామ్ 'బేసిక్'లో వ్రాసి రిపోర్టులన్నీ ప్రింటు చేయించి, బాగా వెరిఫైచేసి సాయంకాలానికి పంపించెయ్యండి" అంటూ నా రూమ్‌లోకి నడిచాను.

తాత్కాలికంగా మర్చిపోయిన నా సీక్రెట్ పేరు సమస్య నన్ను మళ్ళీ గిల్ల నారంభించింది.

రూమ్ తలుపు తీసి లోపలికి వెళ్ళాను. లోపల ఫ్యూన్ రాజన్ కుర్చీ తుడుస్తూ ఏదో గొణుక్కుంటు న్నాడు సరిగా వినిపించడంలేదు.

"ఏమిటోయ్ గొణుక్కుంటున్నావు?" అడిగాను. నన్ను చూసి సిగ్గుపడ్డాడు రాజన్.

"ఏవీ లేదయ్యగారు మా పెద్దోడు ఇంటికాడ ఇంగిలీసు సదూతున్నాడయ్య. నేనూ ఏ, బి, సిలు నేరుసుకున్నానయ్యా. బాగా సదువొచ్చాక కంప్యూటర్ మీద పని ఇప్పించయ్య" అన్నాడు నా వైపు చూస్తూ.

ఓర్నీ! భవిష్యత్తుమీద ఇతనికి మంచి ఆలోచనలే ఉన్నట్లున్నాయి.

"అది సరేనోయి ఇంతకీ ఇందాక ఏమిటి గొణుగుతున్నావు?" మళ్ళీ అడిగాను.

"మరేం లేదయ్య! జె.యు.ఎన్.కె అంటే ఏమందయ్య? ఎవర్ని అడిగినా సెప్పడం లేదయ్య. అదే గొనుక్కుంటానయ్య" అన్నాడు కాస్త సిగ్గుపడుతూ. జెయుఎన్‌కె ఏమవుతుంది? జంక్! అంటే తెలుగులో చెత్త అని అర్థం. జంక్!! అదిరిపోయాను. ఇదే నా సీక్రెట్ పేరు. ఇతనికెలా తెలిసింది? నాకేమీ అర్థం కావట్లేదు.

"ఈ అక్షరాలు నీకెలా తెలుసు? ఎవర్ని అడిగావు? అన్నీ వివరంగా చెప్పు" ఆత్రంగా అడిగాను. నా ఆత్రం చూసి రాజన్‌కి సంతోషం వేసింది. తనకి కంప్యూటర్ ఉద్యోగం త్వరలో ఖాయం అనుకున్నాడు.

"మరయ్యా! మీరు మెసిను దగ్గర కూకిని అటూ ఇటూ దొంగ సూపులు సూత్తూ ఏవిటో నొక్కుతారు కదయ్య! నాకు ఏబిసీలు వచ్చయ్య. మీరు రోజా జెయుఎన్‌కె అవి నొక్కుతారయ్య అవి నొక్కేటప్పుడయ్య, తిట్టకండయ్య, అచ్చు దొంగపిల్లిలా మొగం పెడతారయ్య. అదే నేను రోజా గొనుక్కుంటానయ్య" చెప్పాడు సంతోషంగా. తల తిరిగింది నాకు.

"ఎవరికయినా ఈ సంగతి చెప్పావా?" అడిగాను నీరసంగా.

చెప్పే ఉంటాడని తెలుస్తూనే ఉంది. ఆ కుమార్‌కి వీడే చెప్పి ఉంటాడు. ఏమనాలి వీడిని?

"అందరినీ అడగలేదయ్య! నిన్న ముట్టుకు ఆ కుమార బాబుని అడిగానయ్యా. నీ కెలా తెలుసు అని అడిగారయ్యా. మీకు సెప్పిందే సెప్పానయ్యా. ఆ బాబు నన్ను మెచ్చుకున్నారయ్య!"

రెండు చేతులతో తల పట్టుకున్నాను. ఈ విధంగా ఆ కుమార్ నా సీక్రెట్ పేరు కంప్యూటర్‌కి చెప్పి నా ఫైళ్ళలోని రహస్యాలు ఎత్తుకెళ్ళి తన అన్నగారికి ఇచ్చాడన్నమాట! భలే తెలివయినవాడే! వెంటనే మూడు నిర్ణయాలు తీసుకున్నాను.

ఒకటి, కంప్యూటర్‌కి సీక్రెట్ పేరు ఇచ్చేటప్పుడు నా ఫీలింగ్సు ప్రవర్తన మార్చుకోవాలి.

రెండు, ప్రతీరోజు నా సీక్రెట్ పేరు మార్చుకోవాలి. మూడు, ఫ్యూన్లకి ఏబిసీడీలు వచ్చేమో కనుక్కోవాలి.

"నాకు కంప్యూటరుద్యోగం ఇత్తారయ్యా?" అడుగుతున్నాడు రాజన్.

నేనింకా నిర్ణయాలు తీసుకుంటూనే ఉన్నాను.

రావాలి

